కొడంగల్‌లో..

కులకచర్లలో..

బషీరాబాద్‌లో..

మాల నేతల ముందస్తు అరెస్ట్

■ అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండాకట్టడి ■ ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరిక

కొడంగల్, డిసెంబర్ 19:ప్రభుత్వం మాలల ఉద్యమాన్ని అణిచివే సేందుకు ప్రయ త్ని స్తున్నదని మాల సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాల వెంకటేశం ఆరోపించారు. అసెంబ్లీ మట్టడి కారణంగా మాల సంఘాల జేఏసీ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి గ్లోబల్ మాదిగ డే సమావేశంలో పాల్గొని వారం రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని ఏకపక్షాన మాట్లాడ టాన్ని ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టింది కానీ ఎస్సీ కులగణన చేపట్టకుండా ఎస్సీలు ఎంతమంది ఉన్నారో తెలవ కుండా ఏ కులాలు వెనుకబాటు గురవుతున్నాయో తెలియకుండా ఏ విధంగా ఎస్సీ వర్గీకరణ చేపడతారని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మాల బస్వరాజ్ పాల్గొన్నారు.

వికారాబాద్: అసెంబ్లీ ముట్టడికి మాలమహానాడు పిలుపునివ్వడంతో పోలీసులు గురువారం ఉదయం మాలమహానాడు నాయకులను ముందస్తు అరెస్టులు చేసిందని జిల్లా ప్రధాన సలహాదారులు, రాష్ట్ర నాయకులు కె.అనంతరాములు తెలి పారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం 7:30 గంటలకు వికారాబాద్ పోలీ సులు మద్గుల్ చిట్టంపల్లిలోని తనను హౌస్ అరెస్టు చేశారాన్నారు. అనంతరం వికారాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు.

దోమ: అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా జిల్లా మాల మహా నాడు అధ్యక్షుడు చౌడాపూర్ వెంకటేశ్, పరిగి నియోజకవర్గ సలహా దారు నర్సింహులు, కుల్కచర్ల మండల అధ్యక్షుడు విజయ్‌లను పోలీ సులు ముందస్తు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఉండే ఎస్సీలను వర్గీకరణ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడదీసి రాజ్యా ధికారానికి దూరం చేసే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు.

నవాబుపేట: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల మాల సం ఘాల నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ పోరాట కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ శివరాజ్ మాట్లాడుతూ వర్గీకరణకు తాము వ్యతిరేకం కాదని వర్గీకరణ చేసే ప్రక్రియను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నా రు. అరెస్ట్ అయిన వారిలో వికారాబాద్ జిల్లా కన్వీనర్ గాలయ్య, బీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, నవాబుపేట మండల కన్వీనర్ శ్యామ య్య, మండల సీనియర్ నాయకులు అడ్వకేట్ ఆనందం, మండల నాయకులు పద్మారావు, రాచయ్య, లక్ష్మణ్, పాండురంగం, పురు షోత్తం, శాంత కుమార్ తదితరులు ఉన్నారు.

బషీరాబాద్: మండల మాల సంఘం నాయకులను పోలీసులు ముం దస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంద ర్భంగా మాల సంఘం నాయకులు, మాజీ ఎంపీటీసీ కాశప్ప మాట్లా డుతూ ఎట్టి పరిస్థితిల్లో ఎస్సీ వర్గీకరణను సహించబోమన్నారు.

నవాబుపేట: పోలీస్‌స్టేషన్ ఎదుల మాలమహానాడు నేతలు

వికారాబాద్‌లో ..

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

వికారాబాద్, డిసెంబర్ 19 : ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మోమిన్‌పేట ఎంపీడీవో విజయలక్ష్మీ తెలి పారు. గురువారం మోమిన్‌పేట మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో నిర్వ హిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహిం చాలన్నారు. ఇంటి ముందుకు వచ్చిన పం చాయతీ కార్యదర్శులకు గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఎలాంటి వత్తిడులకు గురి కాకుండా సర్వేకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకవాలని తెలిపారు.

కులకచర్లలో..

దోమ: ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా పూర్తి చేయాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని కామునిపల్లి,రాంరెడ్డి పల్లి, పుర్సంపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుండగా గురువారం కామునిపల్లిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేతో పాటుగా హరితహారం నర్స రీ, అంగన్‌వాడీ కేంద్రం, ఎంపిపీఎస్ స్కూ ల్‌ను సందర్శించిన ఎంపిడీవో రామకృష్ణ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజ నం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వహకులకు పలు సూచనలు చేశారు.

దోమ మండలంలో..

దోమ: గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంది రమ్మ ఇండ్ల సర్వేను పంచాయితీ కార్యద ర్శులు త్వరితగతిన పూర్తి చేసే దిశగా కృషి చేయాలని ఎంపిడీవో మహేష్‌బాబు అన్నా రు. దోమ మండల పరిధిలోని మో త్కూర్, రాకొండ గ్రామంలో కొనసాగుతున్న ఇంది రమ్మ ఇండ్ల సర్వేను గురువారం ఎంపిడీవో మహేష్‌బాబు పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నిర్వహ ణకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహాయ సహకారాలను తీసుకొని పూర్తి చేయాల న్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్య దర్శి రవిందర్‌రెడ్డి, ఆయా గ్రామాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలకు రాత పరీక్షలు రద్దు చేయాలి

డీఎంహెచ్‌వోకు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఏఎన్ఎంలు

వికారాబాద్, డిసెంబర్ 19 : కాంట్రాక్టు ఏఎన్ఎంలకు రాత పరీక్షలు రద్దు చేసి, అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మెడికల్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లీలావతి, లలిత, వెంకటమ్మ కోరారు. ఈ మేరకు గురువారం వికారాబాద్ డీఎంహెచ్‌వో వెంకటరమణకు వారు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కార్యాలయం ఎదుట జిల్లాలోని ఏఎన్ఎంలు 48 గంటల నిరసన దీక్షకు దిగారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మహిపాల్, శ్రీనివాస్‌లు ఏఎన్ఎంల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 29న నిర్వహించనున్న రాత పరీక్షలు వెం టనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పరిగి, డిసెంబర్ 19: పరిగి మండల పరిధిలోని రంగాపూర్ శ్రీ సత్యసాయి సేవా కేంద్రంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి మాధవీలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచితంగా షుగర్, బీపీ, ఇతర వైద్య పరీక్షలను నిర్వహించి మందులు అందజేశారు. ప్రతినెల మొదటి ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతోపాటు మందులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని వైద్యులు గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు జగత్‌సింగ్‌కాగూర్, మాదారం సమితి కన్వీనర్ సత్యనారాయణరెడ్డి, సభ్యులు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల బస్సుజాత పోస్టర్ల విడుదల

పరిగి, డిసెంబర్ 19 : ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు పెండింగ్ లెప్రసీసర్వే, పల్స్ పోలియో డబ్బులు వెంటనే ఇవ్వాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.18000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బస్సు జాత కార్యక్రమం పోస్టర్లను గురువారం పరిగిలో ఆవిష్కరించారు. ఈనెల 21వ తేదీన రాష్ట్ర బస్సు జాత వికా రాబాద్‌కు చేరుకుంటుందని, 22వ తేదీన పరిగి, కొడంగల్ మీదుగా నారాయణపేట వెళ్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.మంగమ్మ తెలిపారు. బస్సుజాతను విజయవంతం చేయాలని వారు కోరారు.

హైదరాబాద్ తొలి మేయర్ కృష్ణస్వామికి నివాళులు..



కృష్ణస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, డిసెంబర్ 19: హైదరాబాద్ తొలి మేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ 56వ వర్ధంతి సం దర్భంగా గురువారం పరిగిలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ దేశమోని మాణిక్యం, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యదర్శి ముకుంద నాగేశ్వర్, ముదిరాజ్ సంఘం నాయకులు కృష్ణ, బాలు, యాదయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం కాలం లోనే కృష్ణస్వామి ముదిరాజ్ మహాసభను ఏర్పాటు చేశారని వారు కొనియాడారు.

గిరిజన ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం



దౌల్తాబాద్, డిసెంబర్ 19: మండల కేంద్రం ప్రాథమిక పాఠశాలలో మండలంలో పని చేస్తున్న తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘ ఉద్యోగ, ఉపాధ్యాయుల నూతన కార్యవర్గాన్ని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు తిమ్యానాయక్ ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దౌల్తాబాద్ గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా కాట్రావత్ రమేశ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా సభావత్ రవినాయక్, గౌరవ అధ్యక్షుడిగా అంబ్రూ నాయక్, మహిళా అధ్యక్షురాలుగా కె.సుజాత, ట్రెజరర్‌గా పరుశరాం, అసోసియేట్‌గా అధ్యక్షుడిగా సకి ర్యానాయక్, ఉపాధ్యాక్షుడిగా వినోద్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు దామోదర్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజాభద్రతలో భాగస్వాములు కావడం అభినందనీయం

బారికేడ్లను పోలీసు శాఖకు అందజేస్తున్న పాఠశాల, కళాశాల యాజమాన్యాలు

తాండూరు,డిసెంబర్19: ప్రజా భద్రతలో పాలు పంచుకునే దిశగా ప్రయివేట్ స్కూల్స్, కాలే జీలు ముందుకు రావడం అభినందనీయమని డీఎస్పీ బాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా దాదాపు 30 బారికేడ్లను తాండూరు పోలీసు శాఖకు అంద జేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ... పాఠశాల, కళాశాల యాజమాన్యాలు ప్రజల సౌకర్యార్థం పోలీసు వ్యవస్థకు సహకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ సంతోష్ కుమార్, సిద్దార్థ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, భాష్యం కళాశాల కరస్పాండెంట్ పర్యాద రామకృష్ణ, ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మోహనకృష్ణగౌడ్, శివ, రాములు, పెరుమాళ్ల వెంకట్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

దగ్ధమైన పంట పరిశీలన

దోమ, డిసెంబర్ 19: మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామానికి చెందిన రైతు బండి నర్సయ్యకు చెందిన కంది పంట దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న దోమ తహసీల్దార్ పురుషోత్తం, ఆర్ఐ సుదర్శన్‌ను పరిశీలించి రిపోర్టు ఇవ్వాలని ఆదేశించగా గురువారం ఘటనకు సంబంధించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపారు.విచారణ నివేదిక రిపో ర్టును ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో ఏఈవో శ్రవణ్,మాజీ సర్పంచ్ నర్సిం హు లు, బాధిత రైతు నర్సయ్య పాల్గొన్నారు.

గోవును వధిస్తే నాన్ బెయిలబుల్ కేసు

వికారాబాద్, డిసెంబర్19: గోవును వధిస్తే నాన్ బెయిల బుల్ కేసు నమోదు అవుతుందని, హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు వికారాబాద్ పశుసంవర్ధక శాఖ సహాయ సంచా లకులు పూర్ణచందర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. గోవులను పశుగణాలను వధించిన, గాయపరిచిన నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద నిందితులపై కేసులు చేసే విధంగా ఐపీసీ సెక్షన్ 429 కు సవరణలు చేయాలని హై కోర్టు ఆదేశించిందని ఆయన తెలిపారు. ఆరోగ్యకరమైన ఆవులకు అనారోగ్యకరంగా ఉందని తప్పుడు ధ్రువపత్రాలు ఇచ్చిన వెటర్నరీ వైద్యుల పైన కూడా క్రిమినల్ కేసులు, నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసే విధంగా చట్టం తీసుకు వచ్చిందన్నారు. గోవులు తల్లితో సమానమని, తల్లి పాలు అనేక కారణాల వల్ల బిడ్డకు లభించని కారణంతో గోవు పాలను బిడ్డలకు బలమైన పౌష్టికాహారం అందిస్తామన్నారు. క్రైస్తవులు పవిత్రంగా భావించే బైబిల్ కూడా గోవధను అను మతించలేదని తెలిపారు.

ఎస్ఎస్‌పి ఉద్యోగులకు బీఆర్ఎస్ సంఘీభావం

పరిగి, డిసెంబర్ 19 : విద్యా శాఖలో విలీనమే లక్ష్యంగా సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు 14 రోజులుగా వికారాబాద్ పట్టణంలో చేస్తున్న దీక్షకు గురువారం పరిగి బీఆర్ఎస్ నాయకులు తమ సంఘీభావం తెలిపారు. పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నాయకుడు బి.రవికుమార్‌లు ఎస్ఎస్ఏ ఉద్యోగులకు సంఘీభావం తెలపడంతోపాటు వెంటనే ప్రభుత్వం ఎస్ఎస్ఏను విద్యా శాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎస్ఏ ఉద్యోగుల తరపున పోరాడతామని పేర్కొన్నారు.

రైతులకు ఇండ్ల స్థలాల పంపిణీ

కొడంగల్, డిసెంబర్ 19: పట్టణంలోని అప్పాయిపల్లి గ్రామంలో మెడికల్‌తో పాటు వెటర్నరీ కళాశాల భవన నిర్మాణాలకు గాను భూములు అందించిన రైతులకు ప్రభుత్వం డీటీసీపీ లే అవుట్‌తో కూడిన ఇండ్ల స్థలాల అందజేత చేపట్టారు. గురువారం స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయంలో లబ్ధిదారులకు తహసీల్దార్ విజయ్‌కుమార్ సమక్షంలో లబ్ధిదారులు ఇండ్ల ధ్రువపత్రాలను అందు కొన్నారు. అప్పాయిపల్లిలోని సర్వే నం 19 లో భూ నిర్వాసితులకు నగదుతో పాటు ఎకరాకు 125 గజాల ఇంటి స్థలాలను అం దించే హామీలో భాగంగా రైతులకు ఉచితం గా రిజిస్ట్రేషన్ చేసి స్థలాలను అందజేశారు.

ప్రథమ చికిత్స సెంటర్లు సీజ్

పూడూరు, డిసెంబర్ 19 : వాహనాలకు సరైన పత్రాలు లేకుండా రోడ్డుపై నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేస్తామని పరిగి సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం పూడూరు మండల చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ బీజాపూర్ హైవే రోడ్డు మన్నెగూడ చౌరస్తాలో ఎస్సీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు చేశారు. బైక్ వాహన దారులు కొందరు ఏకంగా నంబర్ ప్లేట్ లేకుండానే తిరుగుతున్న 14 మందిని గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ ఎస్సై మధుసూదన్‌రెడ్డి, ప్రొబిషనరీ (ట్రైనింగ్) ఎస్సైలు కవిత, పూజ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నవాబుపేట, డిసెంబర్19: జిల్లా వైద్యాధి కారి ఆదేశాల మేరకు మండలంలోని పులుమామిడి, నవాబుపేట గ్రామం లోని ప్రథమ చికిత్స సెంటర్లను మండల వైద్యాధి కారి రోహిత్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. గురు వారం డాక్టర్ రోహిత్ తన సిబ్బందితో కలిసి నవాబు పేట గ్రామంలోని నాలుగు ప్రథమ చికిత్స సెంటర్లను తనిఖీ చేయగా రుక్మిణి ఫాస్ట్ ఎయిడ్ సెంటర్, పులుమామిడి గ్రామంలోని ఒక సెంటర్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ ఆర్ఎంపీలు కేవలం మందు లు ఇచ్చి ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి తప్ప ఇంజక్షన్లు ఇవ్వడం, గ్లూకోజ్‌లు పెట్టడం వంటి పరిమితికి మించి వైద్యం చేస్తే ప్రజల ఆరోగ్యాలకే ప్రమాదమని, ఇలాంటి వారిని ప్రోత్సహించే ప్రసక్తే లేదన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

దోమ, డిసెంబర్ 19: కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితుడైన బీఎస్ ఆంజనేయులు ముదిరాజ్‌ను తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ తరపున ముదిరాజ్ మహాసభ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పూర్వరంగారెడ్డి జిల్లాలో 2001 నుంచి 2014 వరకు కీలక భూమిక పోషించి రాష్ట్ర సాధన అనంతరం సైతం ప్రజా సమస్యల పరి ష్కారానికి నిరంతరం పోరాటం చేసిన ఆంజనేయులు ముదిరాజ్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడం పట్ల ముదిరాజ్ మహాసభ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్,జిల్లా కార్యదర్శి దేశమోని మాణిక్యం,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణ, పరిగి మండల అధ్యక్షుడు అనంతయ్య, సభ్యులు వెంకటయ్య, బాల్‌రాజు, లాలు,ఆంజనేయులు, నరేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

కుక్కకాటు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

వికారాబాద్, డిసెంబర్ 19 : కుక్క కాటుకు గురై నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకో వాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ రాజేందర్ గౌడ్ తెలిపారు. గురువారం వికారాబాద్ అనంతగిరి గుట్టమీద కుక్క కాటుకు గురైన బాలుడిని, శివారెడ్డి పేటలో రైతన్నలకు కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో జిల్లాలో ప్రైవేట్, గవర్నమెంట్ ఆసుపత్రుల్లో ఎన్ని కుక్కకాటు కేసులు నమోదయ్యాయో బహి రంగంగా మీడియా ద్వారా పత్రం విడుదల చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ సం దర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి, స్పీకర్, కలెక్టర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంటనే స్పందించి దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధితులకు 25 వేల రూపా యల ఎక్స్ గ్రేషియా ప్రకటించాల్సిందిగా డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పం చ్ లక్ష్మయ్య , సత్యనారాయణ , శివ శంకర్, నయూ మ్, షరీఫ్, నితిన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పట్టా పాస్‌బుక్ పోయినది

★పేరు: జొన్నాడ శేఖర్, S/o. జొన్నాడ అంజయ్య, Age: 35, H.No. 1-96, గ్రా: కడ్మూర్, మం: పూడూరు, జిల్లా: వికారాబాద్, TS, పట్టా పాస్‌బుక్ నెం. T07150270489, ఖాతా నెం. 60159 గల ఒరిజినల్స్ ఆర్టీసీ బస్‌లో ప్రయాణిస్తుండగా పడిపోయినవి. దొరికినవారు సంప్రదించండి. సెల్: 9866637672. NT-Vamsi

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారిం చుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, కేతావత్ లక్ష్మీ W/o కేతావత్ రమేష్, వయస్సు 32 సం॥లు, ఇంటి నెం: 6-6/20, గోవిందాయపల్లి గ్రామం, కర్మల్ పహాడ్, కడ్తల్ మండలం, రంగారెడ్డి జిల్లా. తెలంగాణ రాష్ట్రము వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనభా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : సలార్‌పూర్ గ్రామము, కడ్తాల్ మండలము, రంగారెడ్డి జిల్లా. గృహము నం. 3-32, (ఓల్డ్) 3-15 (న్యూ) 109, చదరపు గజములు కలదు.
హద్దులు : తూర్పు : క్రిష్ణ యొక్క గృహము. **పడమర:** 12 వైడ్ రోడ్డు, **ఉత్తరము:** 12 వైడ్ రోడ్డు, **దక్షిణము:** రగ్య గారి గృహము.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ డెగావత్ జయరామ్ S/o డెగావత్ ల్యిరాం , వయస్సు 31 సం॥లు, వృత్తి : వ్యాపారము, ఇంటి నెం: 2-32, భంగుతాండ, నేరేళ్లపల్లి గ్రామము, గుండేడ్, బాలానగర్ మండలము, మహబూబ్‌నగర్, తెలంగాణ రాష్ట్రము వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనభా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : గ్రామం మలంపేట, దుడిగల్ పురపాలక సంఘం, దుడిగల్ గండి మైసమ్మ మండలం మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ. ఇంటినం. 1-24/3, 98.0 చదరపు గజములు మరియు 81.92 చదరపు మీటర్లు.
హద్దులు : తూర్పు : రోడ్డు . **పడమర:** ఓపెన్ ప్లాటు, **ఉత్తరము:** రోడ్డు, **దక్షిణము:** ప్లాటు నం.1.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేనావత్ దస్రు S/o టోగ్య, వయస్సు 24 సం॥లు, ఇంటి నెం: సలార్‌పూర్ గ్రామం, కడ్తల్ మండలం, రంగారెడ్డి జిల్లా. తెలంగాణ రాష్ట్రము వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనభా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : సలార్‌పూర్ గ్రామము, కడ్తాల్ మండలము, రంగారెడ్డి జిల్లా. గృహము నం. 3-32, (ఓల్డ్) 3-15 (న్యూ) 109, చదరపు గజములు కలదు.
హద్దులు : తూర్పు : క్రిష్ణ యొక్క గృహము. **పడమర:** 12 వైడ్ రోడ్డు, **ఉత్తరము:** 12 వైడ్ రోడ్డు, **దక్షిణము:** రగ్య గారి గృహము.